# జైల్ భరో!!!

## వరకట్నం నేరం కాదు...పురుషుడవడం నేరం!

ప్రతి సంవత్సరం వేలాది మంది భర్తలని, వారి కుటుంబ సభ్యులని విచక్షణా రహితంగా ఏ సాక్ష్యాధారాలు లేకుండా భారతీయ శిక్షా స్మృతి 498A, 304B, వరకట్న నిరోధక చట్టం, మొదలైన భార్యాపక్షపాత చట్టాల కింద అరెస్ట్ చెయ్యడం జరుగుతోంది.

- మన రాష్ట్రపతి మొదలుకొని, దేశంలోని పలు రాష్ట్రాల హైకోర్టులు, మరియు దేశ అత్యున్నత ధర్మాసనం, చివరకి ప్రపంచ ఆరోగ్య సంస్థ కూడా వరకట్న సంబంధిత చట్టాల దుర్వినియోగాన్ని ఖండించాయి.
- జాతీయ మానవ హక్కుల కమిషన్ మన దేశంలో వర్కట్న సంబంధిత చట్టాల దుర్వినియోగాన్ని నిరోధించాలంది.
- హైదరాబాదు పోలీసు కమిషనర్ ఒక మెమో No.L&O/M6/1315/2002 లో విచక్షణా రహితమైన అరెస్టులని ఆపాలన్నారు.
- ఆంధ్రప్రదేశ్ పోలీసు శాఖ తమ website లో “Abuse of 498A” అనే web page ని కూడా నెలకొల్పింది.
- కేంద్ర హోమ్ శాఖ 498A దుర్వినియోగాన్ని అరికట్టడం గురించి అన్ని రాష్ట్రాలకీ యూనియన్ టెర్రిటరీలకీ ఆదేశాలిచ్చింది.

కానీ...

పోలీసు అధికార దుర్వినియోగం జరుగుతూనే ఉంది;

అనవసరపు నిర్బంధనలు మన రాష్ట్రంలో పెరుగుతూనే ఉన్నాయి;

అమాయక ప్రజలని అక్రమంగా నిర్బంధించి, అవమానించి, శారీరికంగా మానసికంగా హింసించడం అలవాటైపోయింది;

జైలు పేరుతో బెదిరించి, డబ్బు వసూలు చెయ్యడం లాభసాటి వ్యాపారంగా మారింది;

...ఇదంతా “మహిళల రక్షణ” ముసుగులో జరుగుతున్న వ్యవహారం.

**తెలుసుకోండి!**

- ఈ అరెస్టుల వెనక ఉన్న అసలు ధ్యేయం మిమ్మల్ని భయభ్రాంతులని చేసి జైలు, కోర్టుల చుట్టూ తిరగాల్సొస్తుంది అని బెదిరించి మీ నుండి డబ్బు వసూలు చెయ్యడం.
- 498A చట్టం ద్వారా జరుగుతున్న విచక్షణా రహితమైన అరెస్టులని ఆపాలని ప్రభుత్వానికి చేసుకున్న విన్నపాలన్నీ అరణ్యరోదనగా మిగిలిపోయినాయి.
- కేవలం ఒక మగువ చేసే ఆరోపణ ఆధారంగా మగవారిని అరెస్టు చేసే మరిన్ని కొత్త చట్టాలు (లైంగిక అత్యాచారం, ఉద్యోగ వాతావరణంలో లైంగిక హింస, ఆసిడ్ దాడులు మొదలైనవి) సమాజంపై సంధానానికి సిద్ధంగా ఉన్నాయి.

**గుర్తుంచుకోండి!**

- ప్రస్తుత పరిస్థితులలో పురుషుడి పైన అత్యాచారం, లేదా హింస ఆరోపణలు వస్తే చాలు అరెస్టు తప్పదు.
- ఎటువంటి నేరం చెయ్యకపోయినా, మీ కుటుంబంతో సహా జైలుకి వెళ్ళడానికి మీరు సిద్ధంగా ఉండాలి!
- మీరు జైలంటే భయం వదలాలి!
- కుటుంబం రోడ్డున పడిందన్న అవమానం, మానసిక క్షోభల నుంచి మీరు విముక్తులు కావాలి!
- మానసికంగా కృంగిపోయి, ఆరోగ్యాలని పాడు చేసుకుని, ఆత్మత్యాగాలకి పాల్పడకుండా మీరు ధైర్యంగా ఉండాలి!
- బెదిరింపులకి దోపిడీలకి మీరు లొంగకుండా ఉండాలి!
- మీ మానవ, రాజ్యాంగ, చట్టబద్ధమైన హక్కులని మీరు తెలుసుకోవాలి!
- మీ ఆత్మగౌరవం కోసం, న్యాయం కోసం మీరు పోరాడాలి!

**498A చట్టాన్ని తొలగించకపోతే, దాని పట్ల ప్రజల భయాన్ని తొలగిద్దాం!**

**జైల్ భరో! జైల్ భరో! గిరఫ్తారీ సే నహీ డరో!**

అదనపు సమాచారం కోసం, 9704683163 ని సంప్రదించండి, 11:00 a.m.నుండి 4:00 p.m. వరకు, సోమవారం-శుక్రవారం.
All India Men’s Welfare Association (http://aimwa.in)